# చెలియలికట్ట

## మల్లాది సుబ్బమ్మ

ఎక్కడో ఉరిమింది. మరెక్కడో మెరుపు మెరిసింది. ఆ వెంటనే శీతగాలులు రివ్వున వీచాయి. ఫెళ్ళుమనే శబ్దంతో పిడుగుపడిందప్పుడే. ఆకాశమంతటా నల్లని మేఘాలు అజ్ఞానంలా ఆవరించాయి. చీకట్లో దయ్యాల్లా చెట్లు విరబోసుకొని వున్నాయి. కీచురాళ్ళధ్వని, క్రూరమృగాల భయంకర ఘీంకారాలు, నిశాచర జంతువుల అరుపులు మిన్ను ముట్టుతున్నాయి. ఏదో జరగబోతోందన్న భయంతో చుక్క గుండెల్లో అలజడి ప్రారంభమయింది. మనస్సు ఆందోళనతో అప్రసన్నంగా వుంది. తను ఒక ఎండి మోడైన చెట్టు. ఇక ఆ చెట్టు చిగురించదు మరి తన కడుపంట, తన నోముల ఫలము ఆ నీలి. కాదు, కాదు అది కోరుకోని వరం. అయినా దాన్ని విడిచి బ్రతుకలేని అనుబంధం తనకుంది. దాని ముద్దూ ముచ్చటా తీర్చలేని అశక్తురాలు తను. అయినా ప్రాణాలిచ్చి కాపాడుకోగల ఆప్యాయతా, ప్రేమానురాగాలు తనకున్నాయి. నీలి లేని చుక్క జీవితం ఎడారి. అది ఒక చీకటి గుడారం లాంటిది.

ఝంఝా మారుతం వీస్తోంది. ప్రళయకాల గర్జన చేస్తున్నాయి మేఘాలు. ఏదో ప్రళయం ముంచుకొచ్చేలా గాఢాంధకారం నలుదిశలా వ్యాపించింది. సముద్ర ఘోషతో భూనభోంతరాళాలు దద్దరిల్లి పోతున్నాయి. అలలు ఉవ్వెత్తున లేచి సముద్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నాయి. ఊరంతా హడలిపోతోంది. ఉప్పెన చూచిన వృద్ధులు హడలిపోతూ ముందు జాగ్రత్తలకై హెచ్చరికలు చేస్తున్నారు. సన్నని తుంపరతో మొదలయిన గాలివాన క్రమేపీ భారీ వర్షమయింది. ఏ క్షణాన గాలివాన పెరిగి సముద్రం పొంగుతుందో అని కొందరూ, ఉప్పెనవచ్చి ఊరంతా ఊడ్చిపెట్టు దేమోననే భయంతో ఆబాలగోపాలం భీతావహులయ్యారు. ప్రళయకాల గర్జన చేస్తున్న అలల తాకిడికి సముద్రజీవులు తల్లడిల్లిపోతున్నాయి.

ఇంతలో దిక్కులు పిక్కటిల్లేలా భీకర గర్జనతో సముద్రం చెలియలి కట్టను దాటిపోతోంది. జంతు జాలాలు భయంతో ఘీంకరిస్తూ పరిగెడుతున్నాయి. ఆవులు అంబా! అంబా అంటూ అరుస్తున్నాయి పక్షులు కిచకిచ మంటూ రొద చేస్తున్నాయి. "నీలీ! నా నీలీ" అని అరుస్తూ, ఆక్రందనచేస్తూ నలుమూలలా పరుగెత్తుతోంది చుక్క.

దూరంగా ఏదో మూలుగు వినవచ్చింది చుక్కకి. ఆమె గుండెలేందుకో కీడును శంకిస్తున్నాయి. పరుగెత్తుకెళ్ళి చూసింది. సముద్రుడు చెలియలికట్ట దాటి హుంకరిస్తూ ఊరిమీదపడ్డాడు. నీలి తన నీళ్ళ నీటి అడుగున కొన వూపిరితో కొట్టుమిట్టాడుతోంది. 'నీలీ! నా నీలీ! నన్నొది లేసి పోతున్నావా తల్లీ" అంటూ అరుస్తున్న ఆమె ఆర్తనాదం ఆ నిశ్శబ్దాన్ని చీల్చుకొని తరంగాలుతరంగాలుగా ప్రతిధ్వనిస్తోంది. "నిన్ను విడిచి నే బ్రతకలేనమ్మా! నీకోసమే నేను-నేనూ" అంటూ నీళ్ళలోకి ఉరికింది చుక్క. బిడ్డకోసం చేతులు చాచింది. నీలి చీరె చినిగిన పీలిక తగిలింది చుక్క చేతికి.

"నన్ను అంటబోకమ్మా! అమ్మా నన్ను తాకితే... నీవు మలినమవుతావమ్మా! సముద్రుడు ఎల్లని దాటాడమ్మా, ఇది ప్రళయానికి చివరి రూపమమ్మా! అమ్మా! అమ్మా! మనము మనము కరుణలేని కసాయివాళ్ళ గుండెల్లో మసి అవుతున్నామమ్మా. మనిషికీ, మనిషికీ, మధ్య సభ్యతా సంస్కారాలు పెట్టిన అడ్డుగోడలు విరిగి పోయాయమ్మా! వాటి మధ్యలో పడి నేను బలి అయిపోయానమ్మా! ఆ స్వరం నూతిలోంచి వస్తోంది. నీలీ, నా నీలీ అమ్మా! తల్లీ అంటూ రోదిస్తోంది చుక్క.

"అమ్మా! అమ్మా!" మరి మాట పెగిలిరాక ఆయాసంతో కొడిగడుతున్న దీపపు చివర్న అల్లలాడుతున్న నీలిరంగు మంటలో కలిసిపోయింది నీలి ప్రాణం దేవదారు వృక్షంలా నిలువునా నీలి శవంపై కుప్పలా కూలింది చుక్క.

ఆ రోజుల్లో చుక్క చక్కని చుక్క, అందాల భరిణె, అపురూప సౌందర్యవతి, అపర సుగాత్రి, పసిడి ఛాయ మొగం మీద యర్రని బొట్టు,నల్లని కాటుకతో కళకళలాడుతూ వుండేది. చూపరులకు ఆకర్షణీయంగా వుండేది. ఏ గొప్పింట్లోనో పుట్టాల్సిన బొమ్మ ఈ పేద కొంపలో పడ్డదంటూ బాపోయేది చుక్క తల్లి రత్తి. చుక్క అమ్మా, అయ్యా మూడు తరాలుగా భూస్వామి భూషణం ఇంట్లో పాలేర్లుగా వెట్టిచాకిరీ చేస్తూ జీవితాలు వెళ్ళబుచ్చుతున్నారు. గొడ్లసావిడి ప్రక్క గుడిశలో వాళ్ళ కాపురం. ఇంటిల్లపాదీ ఆసామి ఇంట్లో గొడ్డు చాకిరీ చేసేవాళ్ళు, కాని చేసిన బాకీలు తీరేవి కావు. వాళ్ళ రక్తమాంసాలు పిండే వాళ్ళు కామందులు. చుక్క ఆసామి పిల్లల చాకిరీ, భార్య తల రుద్దటం, నీళ్ళు తేవటం, పూలు కట్టడం, కాళ్ళొత్తడంలాంటి పన్లు చేస్తూనే వుండేది. ఇంటికాడ గంజికాయటం, బట్టలు గుంజటం, గిన్నెలు కడగటంలాంటి పనులుచేసి తల్లికి సాయపడేది. దిష్టి కళ్ళు దాని యవ్వనాన్ని కాటేస్తాయని చుక్క వ్యక్తురాలయ్యాక ఇంటికాడే వుండమని పురమాయించేది తల్లి రత్తి. పనుల కోసం చుక్కని పిలిపించేది భూషణం భార్య రమణమ్మ. రోజు రోజుకూ క్రొత్త అందాలతో వెలిగిపోతోంది చుక్క. నూతన యవ్వనంతో తొణికిసలాడుతున్న చుక్కని చూసినప్పుడల్లా పరవశం పొందుతూ లొట్టలేసేవాడు భూషణం.

ఒక రోజు రత్తిని తోడు ఇచ్చి భార్యా పిల్లల్ని

**చుక్క తీరని అవమానంతో, భయంతో, కోపంతో ఒడ్డున పడ్డ చేపలా కొట్టుకుంటోంది. ఆపాదమస్తకం దహించి పోతోంది. కోపంతో మల్లెమొగ్గలాంటి తను ఈనాడు వసివాడిపోయింది. తన ఆశలు అడుగ[illegible]యి.**

సినిమాకు పంపాడు భూషణం. ఇంటికాడ పని చూసుకోమని చుక్కికి పురమాయించి యజమాను రాలికి తోడు వెళ్ళింది రత్తి. అన్నం వడ్డించి పొమ్మని చుక్కని కేక వేశాడు భూషణం.

ఆ రాత్రి పది గంటలకు ఇల్లు చేరిన భూషణం భార్య సరాసరి గదిలోకి వెళ్ళింది. రక్తపు మడుగులో పడి వున్న భర్తను చూసి కెవ్వున కేక వేసింది. "ఏందమ్మా" అంటూ గదిలో కాలు పెట్టిన రత్తి కలియ చూసింది. కొన వూపిరితో కొట్టుకుంటున్నాడు భూషణం. ఎవ్వరికీ అర్థం కాలేదు ఏం జరిగిందో....ఊళ్ళో పిల్లా పెద్దా అంతా చుట్టు ముట్టారు. హంతకులెవరో అంతు చిక్కలేదు. చుక్కి జాడ తెలియని తల్లిదండ్రులు ఆలమటిస్తూ మేనత్త కాడికి పంపామని బొంకారు.




"మా అయ్య ఏడమ్మా! అందరికీ అయ్యలు న్నారు. చెప్పవా ఎక్కడున్నాడో ఆరేళ్ళ మల్లి రోజూ చుక్కని అడిగేవి. నీ పుటక్క ముందే మీ అయ్య పొయ్యాడని చెప్పిందొకనాడు. ఆ మాట విన్న మల్లి ఏడుస్తూ నిదరోయిండి. కాని చుక్కికి మాత్రం నిద్ర దూరమయింది. పూర్వ స్మృతు లను నెమరేసుకుంటోంది.

ఆ రాత్రి అన్నం వడ్డిస్తున్న చుక్కని మిద్దె మీద వున్న 'బాటిల్' తెమ్మని పురమాయించాడు భూషణం. మాయామర్మాలెరుగని చుక్కి మెల్లెక్కి మిద్దెమీది గదిలో లైటు వేసి సీసా

పట్టుకుంటోంది. హఠాత్తుగా చుక్కి భుజాల మీద రెండు చేతులు పడ్డాయి వెనుక నుండి ఎవరో చుక్కిమీదపడి గుడ్డలువూడదీశారు తిరిగిచూచింది చుక్కి. కామాంధతతో పైపైకి వస్తున్న భూషణాన్ని చూసి కాళ్ళు పట్టుకుంది. బ్రతిమాలింది. ప్రాధేయపడ్డది, ఏడ్చింది. తిట్టింది. విసిగివేసారిపోయిన చుక్కి తలుపు ఘడియ లాగింది. కాని ఊడిరాలా. పెనుగులాటలో ఓడిపోతున్న చుక్కి గ్రీష్మ తాపాన్ని భరించలేని చిగురుటాకులా వణికిపోతోంది. నిస్సత్తువతో అలసిపోతున్న చుక్కిని పట్టి బంధించి నలిపి నుసి చేశాడు భూషణం. మధువు అన్నా మహిళ అన్నా మంచి నీళ్ళ ప్రాయం భూషణానికి.

చుక్కి తీరని అవమానంతో, భయంతో కోపంతో ఒడ్డునపడ్డ చేపలా కొట్టుకుంటోంది. ఆపాద మస్తకం దహిస్తోంది కోపంతో. మల్లె మొగ్గలాంటి తను ఈనాడు వసివాడిపోయింది. తన ఆశలు అడుగంటాయి. కోర్కెలు నశించాయి.

తృప్తి తీరిన భూషణం తిరిగి మధువు త్రాగుతూ ఆ మత్తులో "చుక్కి నీతోటి పొందు రంభ సంభోగమే! నీవు రోజూ ఇలా నాతో గడిపితే నీకు రకరకాల భోగాలే ఏం తెలిసిందా? విన్నావా? నాతో వుంటావా?" అంటూ ఏమేమో ప్రేలుతున్నాడు. త్రాగుతూనే వున్నాడు.

భూషణాన్ని చూచిన చుక్కి కళ్ళు చింత నిప్పుల్లా ప్రజ్వరిల్లాయి. శరీరం ఉడికిపోయింది. మనస్సు వుద్రేకపడింది. దేహమంతా తూట్లు పడ్డట్లు దహిస్తోంది. నా నూతన యవ్వనాన్ని హరించాడు. ఇలా ఎందరినో! మరెందరినో!! తనను మట్టిపాలు చేసిన ఈ కిరాతకుణ్ణి...చుక్కి పిడికిళ్లు కోపంతో బిగుసుకున్నాయి.

కళ్ళల్లో రక్తారుణవర్ణం యర్ర మందార పూవులా చిమ్ముతోంది. పట్టరాని కోపంతో ఒళ్ళు తెలియని ఆవేశంతో ఆ మూలవున్న దుడ్డు కర్రతో తలపై బలంగా ఒక్క దెబ్బ కొట్టింది. అంతే నేలకొరిగాడు భూషణం. వెనుతిరిగి చూడకుండా మెట్లు దిగి, గేటుదాటి ఆ రాత్రి గాఢాంధకారంలో కలిసిపోయింది చుక్కి. మూడు రోజులు నడిచి నడిచి ఒక సత్రం వాకిట్లో పడిపోయింది స్పృహ తెలుకుండా. ఎవరో కరుణామయుడు ధర్మాసుపత్రికి చేర్చాడు ఆమెను.

హాస్పటల్‌నుండి బైటపడ్డ చుక్కి దిక్కుమాలినదై దారి తోచక అల్లాడిపోయింది. ఒక ఆయాను కాళ్ళవేళ్ళ పడి ఏదయినా పని ఇప్పించమని కోరింది. "ఇంత అందమైన నిన్ను ఏ ఆడది ధైర్యంచేసి పనికి పెట్టుకుంటుందే" మూతి ముడిచింది. మళ్ళీ ఒక డాక్టర్ని ప్రాధేయపడి ఏడ్చింది చుక్కి. ఏ దారి చూపకపోతే గోదార్రే అని కాళ్ళు పట్టుకుంది తనింట్లో పిల్లల్ని చూడడం, హాస్పిటల్ చిమ్మటంలాంటి పనులు చేస్తే ఇంత తిండి పడేస్తానన్నాడు. సరేనన్నది. ఏదో ఆధారం దొరికిందన్న ఆశ క్షణకాలంకూడా నిలవలేకపోయింది. పెనంమీంచి పొయిలో పడ్డట్టుఅయింది తన బ్రతుకు తనకిప్పుడు మూడో నెల. కక్కులూ, నలతా, తల తిరుగుడూ మొదలయినాయి. దారి తెన్ను తోచలా. తల్లికి, ఊరికి దూరమయింది. వాళ్లు తనకోసం గాలించి ఏమయినానో తెలియక ఏడ్చివుంటారు ఈనాడు తనను ఆదరించేవారు అరుదు అయినారు. ఎలా బ్రతకాలి? పోనీ చస్తే? డాక్టరిల్లు విడిచి వడివడిగా నడుస్తోంది చుక్కి.

రోడ్డుమీద జనం గుంపుగా కనిపించారు.



**సమానం**

"ఎదుటివాడి భార్యను ఎలా చూస్తారు?" అడిగాడు పవన్, ఫణికుమార్‌ని.

"చెల్లెలుతో సమానం. నా భార్యకి...." అన్నాడు ఫణికుమార్.

—కె. ప్రసాద్ (గుంటూరు)

మధ్యలో గుడ్డిది పడివుంది. రిక్షా గుడ్డిదాన్ని పడేసిందట. జనం రిక్షావాణ్ణి బాదుతున్నారు చుక్కి దగ్గరికెళ్ళి చూసింది. తన పక్కింటి మాలచ్చి. దానికి రేచీకటి. ఇక్కడికెలా వచ్చిందో! 'అవ్వా' అంటూ దగ్గరికెళ్ళి పలకరించింది. తన గొంతు మాటనుబట్టి "చుక్కి ఇక్కడికెందు కొచ్చావే? నీకోసం మీ అమ్మా అయ్యా మా గొప్ప బెంగ పడ్డారే. మీ అయ్య మంచం పట్టాడే ఆ గాడిదకొడుకు భూషణాన్ని ఎవరో చంపారే ఊరి పీడ వదలిందే. చంపినాదెవరో అంతు చిక్కలేదు. ఆడి రోగం అలాగే కుదరాలి" అంటూ మెటికలు విరిచింది మాలచ్చి.

"సరే కాని రేచీకటి దానివి గదా! ఈడికెందు కొచ్చావు అవ్వా!" ప్రశ్నించింది చుక్కి.

"చుక్కి! నేను నా పిల్లలకే బరువైనానే, తిండి పెట్టక యళ్ళగొట్టారే, మనూరి సాములు ఈ ఊళ్లో కొట్టు పెట్టాడే ఆడెంబడి పడి ఈడ కొచ్చి అడుక్కు తింటున్నానే. ఇయ్యాలి పెద్దోళ్ళ పాటలి సందడే పైసలు బాగా. దొరుకుతాయని వుంటే పొద్దయిందే. గూటికి చేరదామని పోతుంటే ఈ బండోడు...సరేకాని నీవు ఈడికెందుకొచ్చావే? ఈడొచ్చిన దానివి రోడ్డున పడితే రౌడీలు బ్రతకనిస్తారటే అసలు ఇక్కడికెందుకొచ్చావే" ప్రశ్నల వర్షం కురిపించింది గుడ్డి మాలచ్చి.

తన కథంతా చెప్పింది చుక్కి. గుడ్డిది దిమ్మెరపోయింది. "చచ్చి ఎవర్ని సాధిస్తావే నాకాడుండు సాములు దొడ్లో గుడిసె వేసుకొని బ్రతుకుతున్నానే. నీకు మొగుడు పొయ్యాడని చెప్పకుందాం. నేను అడుక్కొస్తా ఇద్దరం తిందాం నా మాట ఇనమ్మా! నిండు ప్రాణం పోగొట్టుకోకు. నీ కడుపులో జీవాన్ని త్రుంచబోకు" ఇలా నచ్చచెప్పి చుక్కిని తనవెంట తీసుకెళ్ళింది ముసల్ది.

**సంతోషం**

ఆ క్రిందాయన రచయిత...కాంప్లిమెంటరీ కాపీ పోస్టులో పోకుండా అందినప్పుడల్లా తన సంతోషాన్నిలా వ్యక్తం చేస్తుంటాడు!!



## మిగిలితే

"అంతా నాకే పెడుతున్నావ్, నా మీద ప్రేమా ఏమిటి" అన్నాడు దుర్గారావు.

"మిగిలిపోతే ఏదో ఓ కుక్కకి పారెయ్యాలిగా..." అంది వనజ మామూలుగా.

-విశాఖ విట్టూ (శాస్త్రి)

చుక్కకి బంగారు బొమ్మలాంటి పిల్ల పుట్టింది. ముసల్ది మంచాన పడ్డది. చుక్క పాచి పనులు చేస్తూ ముసలి మాలచ్చిని, తన పిల్లనూ పోషించుకుంటోంది. పిల్ల పుట్టాక దానిదే లోకమయింది చుక్కకి. దాని ముద్దూ ముచ్చటా చూసుకుంటూ గత జీవితపు బాధల్ని దిగమింగుతున్నది.

గుడ్డి మాలచ్చిపోయాక చుక్క నీడలేని ఆడది అయింది. ఒంటరిపక్షిలా బ్రతుకుతోంది. దాని అందాన్ని చూసిన ఆడవాళ్ళు అందరూ భయపడి పని చేయించుకోవటం మానేశారు. కూలీకి పోతే ఎకచకాలు, పకపకలు, ఈలలు, సైగలు. చుక్కకి ఏంచెయ్యాలో ఎలా బ్రతకాలో పాలుపోలేదు. తాను కాక తన మెడకొక డోలు.

రమాపతి నూనెమిల్లు యజమాని. తన మిల్లులో కూలిపనిచేస్తున్న చుక్కనిచూసి ఇంటికాడ పని మనిషిలేదని, తనకు జీతం, తిండీ ఇచ్చి పిల్లను శరణాలయంలో చేర్చి చదువు నేర్పిస్తాను అనే ఆశ చూపి ఇంటి పనికి చుక్కని ఒప్పించాడు. పిల్లకు కాస్త ఆహారం, చదువూ లభిస్తాయని గంపెడాశతో కూలి పని నుండి పాచిపనికి మారింది చుక్క. వెంటనే పిల్లను అనాథాశ్రమంలో, చుక్కని తనింటి చాకిరికి నియమించాడు రమాపతి.

భార్యను పుట్టింటికి పంపి వంటా, ఇంటి పని, పిల్లలపని అన్నీ చుక్కకి పురమాయించాడు. మొదట్లో చుక్కమీద దయా సానుభూతి ప్రదర్శించేవాడు. దాని పిల్లకు పళ్ళూ, స్వీట్సూ చుక్క ద్వారా పంపి దాని కృతజ్ఞతకు పాత్రుడయ్యాడు. ప్రేమేపి భార్య రోగిష్టిదనీ పొగరుబోతు అని కల్లబొల్లి మాటలు చెప్పి చుక్క దయను, సానుభూతిని పొందాడు. మహా దనువుగా సంచరించే వాడు సరియయిన ఆడదిక్కు లేక మగాడని జాలి చూపింది తను.

రమాపతి ఒకరోజు చుక్కమీద చెయ్యివేశాడు. తను అలాంటి దాని కాదని కూటికి పేదయినా కులానికి పేద కాననీ తన వంశం వాళ్ళు ఎవరికీ తల వంచరని చెప్పి ఆనాటికి ముప్పు తప్పించుకుంది కాని ఎన్నాళ్ళు అపగలుగుతుంది. ఒకనాటి రాత్రి- "నీవూ నన్ను నెట్టేస్తే నేను బతకలేను" అని ప్రేమ ఒలకబోశాడు తనని కౌగిలి చుకొని ఉక్కిరిబిక్కిరి చేశాడు ముద్దులతో పెనుగులాడింది విసుక్కుంది "నీ పెళ్లాం తిరిగి వస్తే నిన్ను గెంటుతావని నాకు తెలుసు" అంది చుక్క. ఎన్నటికీ నిన్ను దూరం చేసుకోను" అని ఒట్టేసుకున్నాడు. తనకు అతని మాటలపై విశ్వాసంలేదు. ఎలాగయినా తప్పించుకుపోదామని ప్రయత్నించింది చివరికి అతడి పట్టు బిగువైంది. అతడే జయించాడు. ఇలా పనిమనిషిగా చేరిన తను రమాపతి ప్రియురాలైంది. క్రొత్త పరిస్థితులకు తలవగ్గక తప్పలేదు చుక్క.

చుక్కకి మళ్ళీ నెల తప్పింది. ఏడ్చింది మొత్తుకుంది ఏదో ఉపాయం ఆలోచించమని ఏదైనా ఏర్పాటు చెయ్యమని రమాపతిని అభ్యర్థించింది. చూసీ చూడనట్లు వినీవిననట్లు మొగం త్రిప్పుకొని తిరిగే వాడు భార్య వస్తోందని భయపడి చుక్కని కంపెని పనికి మళ్ళీ మార్చాడు. తోటి కూలి అంజమ్మ సాయంతో నీలిని కన్నది చుక్క. అందరూ చుక్కని చూసి గుసగుసలాడారు. చావలేక, బతకలేక జీవచ్ఛవంలా బ్రతుకుతోంది. పెద్ద పిల్ల మల్లిని మళ్ళా చూడలేదు. ఇంటికి తేలేదు. చుక్క చేసేది లేక ఎక్కడో అక్కడ బ్రతికితే చాలు అనుకుంది. నీలిని కంటి రెప్పలా కాపాడుకుంటోంది. నీలిని స్కూల్లో వేసింది చుక్క. ఈ పిల్లకూడా చదువుకొని పైకి రావాలని తన నికృష్ట జీవితం లాంటిది తన పిల్లలికి ఒనగూడకూడదని చుక్క రోజూ తపన పడేది.

నీలికి పన్నెండేళ్ళు నిండాయి. రమాపతి భార్య రోగంతో చచ్చిపోయింది. మళ్ళీ వచ్చి చుక్కని కాళ్ళావేళ్ళా పడి బ్రతిమాలాడు రమాపతి. పిల్లను బాగా చూస్తాడేమోనని నమ్మి దాని భవిష్యత్తు కోసం రమాపతి ఇంట్లో చేరింది పిల్లతో సహా.

ఇంటెడు చాకిరీతో మనోవ్యాధితో అనారోగ్యంతో ఎండిపోతోంది చుక్క. పిమూ, నెత్తురూ ఇగిరిపోయి మొగం పాలిపోయింది. ఇంతలో నీలి ఈడేరింది. వయస్సుతో పాటు దాని అందచందాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. నీలి ఒంపులూ, సొంపులూ చూపరుల దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. విలాస పురుషుల కంటిని చెదరగొడుతున్నాయి.

నీలికి పెళ్ళి చెయ్యమని రోజూ చాటుగా బ్రతిమాలుతోంది చుక్క రమాపతిని. అతనికి నీలి పైనా చుక్కమీద ఎలాటి అనుబంధమూ లేదని చుక్క గ్రహించింది. పైగా యవ్వనంతో తొణికిసలాడుతున్న నీలిని అతడు అదోలా చూడటం గమనించిన చుక్క పిల్లతో పారిపోదామనే గట్టి ప్రయత్నంలో వుంది. సందెకాడే బట్టలు మూట కట్టింది.

ఆ రోజు గాలివానతో పాటు ఉప్పెన వచ్చేలా వుందని చెప్పుకుంటున్నారు. చుక్క జ్వరంతో మూలుగుతోంది. ప్రక్కగదిలోంచి కేకలు వినిపించినయి. అది తన నీలిగొంతులా వుంది. ఇంతలో తలుపు ఠక్కున తెరిచి రివ్వున పరిగెత్తింది నీలి. తన ముద్దుల మూట, తన సర్వస్వం అయిన నీలిపై అలాంటి అత్యాచారం జరగటం గమనించిన చుక్క అపర కాళికాశక్తి అయింది. ప్రక్కగదిలోకి ఉరికింది. మంచంమీద మత్తుతో దొర్లుతున్న రమాపతి పీకను గట్టిగా నొక్కింది. పిసికింది, అతనిని కొరికింది, కొట్టింది, రక్కింది, ఒళ్ళు తెలియని ఆవేశంతో పొటమీద తన్నింది. అతడు అచేతనుడయినాడు. ఒళ్ళు తెలియని ఆవేశంతో "నీలి! నా నీలి" అంటూ ఆ గాలివానలో రోడ్డున పడ్డది చుక్క.

✱

